క్లుప్తంగా

న్యాయవాదుల సొసైటీ ఎన్నికల అధికారుల నియామకం



నియామకపత్రాలు అందిస్తున్న రాజారెడ్డి

ఖలీల్‌వాడి: నిజామాబాద్ జిల్లా అడ్వొకేట్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 2025–2026 వార్షిక ఎన్నికల నిర్వహణకు ప్రధాన ఎన్నికల అధికారిగా ఎర్రం విఘ్నేశ్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా బిట్ల రవిని నియమిస్తూ సొసైటీ అధ్యక్షుడు మాదస్తు రాజారెడ్డి, కార్యదర్శి కొండకొల్ల శ్రీనివాస్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని సొసైటీ కార్యాలయంలో రాజారెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాబోయే ఆర్థిక సంవత్సరానికిగాను నాలుగు డైరెక్టర్ పదవులకు ఎన్నికలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సంతోష్, నారాయణ దాసు, గోవర్ధన్, శంకర్, న్యాయవాదులు నరేందర్ రెడ్డి, మాణిక్ రాజు, ఆశనారాయణ తదితరులు పాల్గొన్నారు

బాధితులకు పరామర్శ

సిరికొండ: మండలంలోని గడ్కోల్, కొండాపూర్, తూంపల్లి గ్రామాల్లో పలువురు బాధిత కుటుంబాలను డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. గడ్కోల్‌లో ఇటీవల మృతి చెందిన సుద్దపల్లి రాజన్న, సాయికుమార్ కుటుంబీకులను పరామర్శించి రూ. పది వేల ఆర్థికసాయం అందచేశారు. ఆయన వెంట మహేందర్, సంపత్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, నర్సారెడ్డి, హేమంత్, జీవన్ నాయక్, మోజీరాం తదితరులు ఉన్నారు.

పోరాటాల ద్వారానే వర్గీకరణ



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సిరికొండ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ చేసిన పోరాటాల ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మండలాధ్యక్షుడు మొట్టల దీపక్ అన్నారు. మండలంలోని తాళ్లరామడుగులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ధర్పల్లి మండల ఇన్‌చార్జి నక్క రాజేందర్, బాలకిషన్, నక్క రాజేశ్వర్, గంగాధర్, సురేశ్, కిష్టయ్య, గంగారాం పాల్గొన్నారు.

విలీన సభను విజయవంతం చేయండి



సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్‌లో ఈ నెల 27న నిర్వహించే ఐఎఫ్‌టీయూ, తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్‌ల విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జేపీ గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు శాంసన్ కోరారు. శనివారం డిచ్‌పల్లి మండలం నడిపల్లి జీపీ వద్ద విలీన సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మికులు బాబా, సుమన్, లక్ష్మి, నర్సయ్య, గంగాధర్, బుచ్చవ్వ, హోసన్న, సంతోష్, సాయిలు,రాజేశ్వర్ పాల్గొన్నారు.

యువత దేశభక్తితో ముందుకు సాగాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంధ్య

ధర్పల్లి: యువత దేశభక్తితో ముందుకు సాగాలని, జాతీయ క్రీడలపై మక్కువ చూపాలని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు సంధ్య అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని పీవైఎల్, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ, చెస్ పోటీలను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో దాసు, సరిత, సత్యం, సాయి రెడ్డి, ప్రిన్స్, భారతి బాలయ్య, సంజీవ్ పాల్గొన్నారు.

జీజీ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణ విభాగ అధిపతి సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంసపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ రంగరత్నం, గంగాధర్, దండుస్వామి, వెంకటరమణ, సుధాకర్‌రావు, నాగజ్యోతి, రజిత, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి సిద్ధం



ఒడ్డెర కాలనీలో ఏర్పాటు చేసిన నర్సరీ



కులాస్‌పూర్ నర్సరీలో మొక్కలు పెంచుతున్న సిబ్బంది

- గ్రామపంచాయతీకి 8 వేల మొక్కలు లక్ష్యం
- నర్సరీల్లో పండ్లు, పూల మొక్కల పెంపకం

మోపాల్: మండలంలో వన మహోత్సవంలో భాగంగా 1.68లక్షల మొక్కలు నాటేందుకు అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. గత ప్రభుత్వం అడవుల విస్తీర్ణం పెంచేందుకు హరితహారం పేరుతో మొక్కల పెంపకాన్ని చేపట్టింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వన మహోత్సవంగా మార్చింది. 21 గ్రామపంచాయతీల్లోని నర్సరీల్లో ప్రజల డిమాండ్ మేరకు పండ్లు, పూల మొక్కలను పెంచుతున్నారు.

మొక్కలు ఎండిపోకుండా చర్యలు..

వేసవి దృష్ట్యా లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని అధికారులు ఆదేశించిన నేపథ్యంలో ఎండిపోకుండా పంచాయతీ కార్యదర్శులు, మేట్లు చర్యలు చేపడుతున్నారు.

ముఖ్యంగా నర్సరీల్లో గ్రీన్ నెట్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ రెండు సార్లు నీరు పడుతున్నారు. నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఇప్పటికే ఎంపీడీవోలు క్షేత్రస్థాయి సిబ్బందిని హెచ్చరించారు.

ప్రతి జీపీ పరిధిలో..

ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. అందులో భాగంగా ఈ సారి ప్రతి జీపీకి 8 వేల చొప్పున మొక్కలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ మేరకు జీపీకి ఒక నర్సరీని ఏర్పాటు చేశారు. అందులో జామ, దానిమ్మ, సీతాఫలం, అల్లనేరేడు, బాదాం, ఈత, ఖర్జూరతోపాటు ఇంట్లో పెంచుకునే పూల మొక్కలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రభుత్వ స్థలా లు, మహిళా సంఘాలతోపాటు, ఇంటి ఆవరణల్లో పెంచుకునే మొక్కలు నర్సరీల్లో విత్తుతున్నారు.

నర్సరీల నిర్వహణపై పర్యవేక్షణ

మండలంలో 20 గ్రామపంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేశాం. ప్రతి జీపీకి 8వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగా నర్సరీల్లో విత్తనాలు విత్తాం. నర్సరీలను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పూలు, పండ్ల మొక్కలను పెంచుతున్నాం. వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నాం.

– రాములు నాయక్, ఎంపీడీవో

చంద్రుని అనుగ్రహం సృష్టిపై ఉండాలి



సూర్యప్రభ వాహనంపై స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు

మోపాల్: ప్రజలు, పాడి పంటలతోపాటు సృష్టి బాగుండాలంటే చంద్రుని అనుగ్రహం తప్పనిసరిగా ఉండాలని ఆచార్య గంగోత్రి రామానుజ దాసు స్వామి పేర్కొన్నారు. మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లిలో ఉన్న ఇందూరు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి 11వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శ్రీవారిని సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై ఊరేగించారు. సూర్యోపాసన ద్వారా ఆరోగ్యం, ఐశ్వర్యం లభిస్తాయని ప్రవచించారు. రాముడు సూర్యుడిని ఉపాసించి రావణుడితో యుద్ధం గెలిచాడని, అంజనేయుడు సూర్యుడిని ఉపాసించి సర్వ శక్తివంతుడయ్యారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని ఉదయం సూర్యప్రభ వాహనంపై, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై, గజవాహనంపై ఆలయ మాడ వీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో దేవనాథ జీయర్ స్వామి, ఆలయ ధర్మకర్తలు నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, పృథ్వి, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రాజేశ్వర్, రమేశ్, సాయిలు, భాస్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, రవి, సురేశ్, యజ్ఞాచార్యులు శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమారాచార్యులు, విజయ్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



సీతాయిపేట్‌లో పంటలను పరిశీలిస్తున్న దినేశ్

ధర్పల్లి: జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి డిమాండ్ చేశారు. ధర్పల్లి మండలంలో వాడి, మద్దుల్ తండా, సీతాయిపేట్ వివిధ గ్రామాల్లో పంట నష్టపోయిన పొలాలను ఆయన శనివారం సందర్శించి రైతులతో మాట్లాడారు. కష్టపడి పండించిన పంట కొన్ని నిమిషాల వ్యవధిలోనే నీటి పాలు కావడం బాధాకరమని అన్నారు. ధర్పల్లి, ఇందల్వాయి, సిరికొండ మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి తక్షణమే ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని కోరారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, నాయకులు కర్కా గంగారెడ్డి, శివరాం, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికులకు జీతాలు ఇవ్వాలి



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మోపాల్: గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్‌చానల్ ద్వారా ప్రతినెలా సక్రమంగా జీతాలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో తహసీల్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. కార్మికులకు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పంచాయతీ కార్మికులకు ప్రతినెలా గ్రీన్‌చానల్ ద్వారా 5వ తేదీలోపు ఇస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్, కార్మికులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

డిచ్‌పల్లి: ఈదురు గాలులు, అకాల వర్షం, వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి విన్నవించారు. జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లోని కొండూరు, పందిమడుగు, చిన్న వాల్గోట్, వాడి, హొన్నాజీపేట్, నల్లవెల్లి, సిర్నాపల్లి, గౌరారం తదితర గ్రామాల్లో వరి పంటకు నష్టం జరిగిందన్నారు. ఈ మూడు మండలాల్లో అకాల వర్షం, వడగళ్ల వానకు సుమారు 500 నుంచి 600 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయాధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పరిహారం అందేలా చూడాలని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తాహెర్ కోరారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి



కొండూర్‌లో పంటలను పరిశీలిస్తున్న నాయకులు

సిరికొండ: వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని కొండూర్‌లో వడగళ్ల వానకు వడ్లు రాలిపోయిన పొలాలను ఆయన బృందంతో కలిసి శనివారం పరిశీలించారు. కోతకు వచ్చిన పొలాల్లో వడగళ్లు కురిసి వడ్లు పూర్తిగా రాలిపోయాయని తెలిపారు. నాయకులు రామకృష్ణ, దేవరాం, సురేశ్, బాబన్న, కిషన్, అనీస్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి

సుభాష్‌నగర్/ సిరికొండ: జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వడగళ్ల వర్షాల కారణంగా పలు మండలాల్లో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కలెక్టర్‌కు లేఖ ద్వారా విన్నవించారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని కొండూరు, వాడి, మద్దుల్ తండా, సీతాయిపేట్ గ్రామాలతోపాటు నందిపేట్, డొంకేశ్వర్, తదితర మండలాల్లో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలిపారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వడగళ్ల వానతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరికొండ మండల కేంద్రంతో పాటు కొండూర్, చిన్నవాల్గోట్ గ్రామాల్లో వడ్లు రాలిన పొలాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, రాజేశ్వర్‌రెడ్డి, లింబాగౌడ్, లింబాద్రి, ప్రభాకర్, గంగారెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఇంటర్ విద్యాధికారి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న అధికారులు

నిజామాబాద్‌అర్బన్: ఇంటర్ పరీక్షలు విజయవంతంగా ముగియడంతో శనివారం జిల్లా ఇంటర్ అధికారి రవికుమార్, సిబ్బంది కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌ను కలిశారు. అనంతరం కలెక్టర్ అధికారులను అభినందించారు. పరీక్షల నిర్వహణలో అన్ని విభాగాల వారు సహకరించినట్లు రవికుమార్ తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న భాస్కర్‌రెడ్డి

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో వివిధ అభివృద్ధి పనులను డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. వీడీసీ భవనం, ఎస్సీ కల్యాణ మండపం ప్రహరీ, ఎల్లమ్మ ఆలయం వద్ద షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి, మహేందర్, సంపత్‌రెడ్డి, రాంరెడ్డి, భానుచందర్, సంతోష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజేందర్, గొల్ల లింబాద్రి, అఖిల్, భాస్కర్, బసంత్, గవాస్కర్, బాలయ్య, కళ్యాణ్‌గౌడ్, నారాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సీపీతో మానాల, కేశ వేణు

నిజామాబాద్ సిటీ: నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్యను జిల్లా కాంగ్రెస్ అగ్ర నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం జిల్లాకేంద్రంలోని సీపీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు సీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వేణురాజ్, రాజేశ్ ఉన్నారు.

కంప్యూటర్, టైలరింగ్ శిక్షణకు..

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ జీపీ భవనంలో కొనసాగుతున్న సెట్విన్ (యూత్ సర్వీస్ డిపార్ట్‌మెంట్) ఆధ్వర్యంలో కంప్యూటర్, టైలరింగ్ కోర్సులలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెంటర్ కోఆర్డినేటర్ అబ్రార్ ఖాన్ ఒక ప్రకటనలో కోరారు. ఎంఎస్ ఆఫీస్, డీటీపీ కోర్సులకు మూడు నెలలకు రూ.1600 ఫీజు, టాలీ కోర్సుకు మూడు నెలలకు రూ.2100 లు, టైలరింగ్‌కు మూడు నెలలకు రూ.2100 లు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాల కోసం 8985864424, 9700007149ను సంప్రదించాలన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

- జిల్లా విద్యాధికారి అశోక్



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న డీఈవో

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. నగరంలోని విశ్వవికాస్ పాఠశాలలో ఇగ్నైట్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నూతన విధానలను ప్రవేశ పెట్టడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుస్మిత, కరస్పాండెంట్ అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



మోపాల్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చిన్నారులు



ర్యాలీ నిర్వహిస్తున్న కోటగల్లి పాఠశాల విద్యార్థులు

మోపాల్/ నిజామాబాద్‌అర్బన్/ సిరికొండ/ నిజామాబాద్‌రూరల్: మోపాల్ మండల కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు సేవ్ వాటర్.. సేవ్ లైఫ్, జలమే బలం, నో వాటర్.. నో లైఫ్ వంటి ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. భావితరాలకు తాగు, సాగునీటిని అందించాలంటే నీటిబొట్టును వొడిసిపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు. నగరంలోని కోటగల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వరల్డ్ వాటర్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శైలేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి తెలిపారు. సిరికొండ మండల కేంద్రంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలలో అంతర్జాతీయ నీటి దినోత్సవం నిర్వహించారు. నీటిని వృథా చేయొద్దని ప్రతిజ్ఞ చేశారు. నీటిని సంరక్షిద్దాం భావితరాలకు అందిద్దాం అని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న కార్యాలయంలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సభ్యులు పాల్గొన్నారు.



సిరికొండలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,600	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	83,620		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	140
	(కిలోకు)	లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	50	75	దోసకాయ	30	50
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	60	గోబిపువ్వు	10	20
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	50	75
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 కోర్ట్ 1.40, 7.30, 10.30
ఆర్టిస్ట్(తెలుగు)-4.35
స్క్రీన్-2 ఎవడే సుబ్రహ్మణ్యం 10.50, 4.30
పెళ్లికాని ప్రసాద్ 1.40, 7.30
స్క్రీన్-3 ఎవడే సుబ్రమణ్యం(తెలుగు)-1.30
ఆర్టిస్ట్(తెలుగు)-7.30-సలార్-పార్ట్-1(తెలుగు)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఛావా 10.00, 4.45, 10.45
అనగనగా ఆస్ట్రేలియాలో-1.20 షణ్ముక-8.05
స్క్రీన్-2 కోర్ట్-10.05, 4.30, 7.35, 10.40
ఛావా(హిందీ)-1.10
స్క్రీన్-3 కిస్ కిస్ కిస్సిక్-11.00, 7.30
షణ్ముక-1.50 – ఆర్టిస్ట్-4.30, 10.20
స్క్రీన్-4 సలార్-పార్ట్-1-10.20, 4.25, 10.30 పెళ్లికాని ప్రసాద్-1.50, 7.55

లలితామహల్ కోర్ట్, దేవి పెళ్లికానిప్రసాద్
నటరాజ్ షణ్ముక, విజయ్ సలార్

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



జాతీయ అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్ రూరల్: వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జిల్లా వడ్డెర సంఘం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో వడ్డెరలు విభిన్న రాష్ట్రాల్లో విభిన్న రిజర్వేషన్లు పొందుతున్నారని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం బీసీలుగా ఉన్నారని చెప్పారు. అనంతరం సంఘ సభ్యులకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి మారయ్య, సంపంగి ప్రభాకర్, దేరంగుల నగేశ్, బత్తుల శంకర్, ఎత్తరి రాములు, మద్దస్గుల గిరి, ర్యాపని నరసింహులు, శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, రమేశ్, రాములు, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు ఎంపిక



జక్రాన్‌పల్లి: భారత జట్టు అండర్–15 సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వర్షినిని సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్ శనివారం ఘనంగా సత్కరించారు. వర్షిని అంతర్జాతీయ పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. వర్షినికి ఆర్థిక సహాయంగా రూ. 10 వేలను అందజేశారు. కార్యక్రమంలో గన్న లక్ష్మణ్, శ్రీకాంత్, కొక్కెర సుధాకర్, నర్సారెడ్డి, రవి, సందీప్, సొప్పరి వినోద్, నందు యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, సురేశ్ పాల్గొన్నారు.

రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ మృతి



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ మాజీ కమిషనర్ నరాల సత్యనారాయణ (85) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈయన జిల్లా కేంద్రంలోని గాజుల్‌పేట్‌కు చెందినవారు. ఆయన మృతిపై పలువురు మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు సంతాపం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

సిరికొండ: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్‌లో సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ నర్సయ్య శనివారం తెలిపారు. రాష్ట్ర స్థాయి గణితంలో టాపర్లుగా సంజన, అద్వైత్‌రెడ్డి, శ్రీకాంత్, సైన్స్‌లో రాఘవర్షిణి, సుదీక్ష, రిషిత్, జిల్లా స్థాయి గణితంలో టాపర్లుగా సహస్ర, కృతిక, అభినాష్, కార్తీక, సాద్వి, ప్రణీక్ష, హేమశ్రీ, సైన్స్‌లో యశస్విని, విశ్వోదయ, లక్ష్మీసహస్ర అవార్డులు అందుకున్నారు. గణితంలో 20 మంది, సైన్స్‌లో 20 మంది విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నట్లు తెలిపారు.